


# ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 11 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 6




## భక్తిశ్రద్ధలతో హనుమాన్ ర్యాలీ నిర్వహించాలి

హనుమాన్ జయంతి ర్యాలీ ఆర్గనైజర్లతో సీపీ సమావేశం

2

### మహిళా సంఘాలు వ్యాపారాలు నిర్వహిస్తూ

# ఆర్థికంగా ఎదగాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 10.** గురువారం లింగం పేట్ మండలం ముస్తాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా సంఘాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సగం మహిళా సంఘాలకు కేటాయించాలని తెలిపిన మేరకు జిల్లాలో 183 కేంద్రాలు మహిళా సంఘాల ద్వారా కొనుగోళ్లు చేయడం జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం ముస్తాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి 149 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. ఇళ్ల స్థలం ఉండి అర్హత కలిగిన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి మార్క్ అవుట్ ఇవ్వాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకునే విధంగా లబ్దిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డ్ అందేవిధంగా వెరిఫికేషన్ చేయాలనీ తెలిపారు. అనంతరం ఉపాధి హామీ పథకం క్రింద ఫిష్ పాండ్స్ నిర్మాణాల్లో కూలీలకు పనులు

..మిగతా 2లో



### అమృత్-2 పనులను త్వరతగతిన

# పూర్తి చేయాలి

### ప్రజా ఆరోగ్య శాఖాధికారులతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సమీక్ష

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వల నుండి నిజామాబాద్ కార్పొరేషన్ కి అమృత్ - 2 కింద జరుగుతున్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 162 కోట్లు వాటర్ సప్లై 217 కోట్ల మంజూరు అయినా పనులపై నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సమీక్షా నిర్వహించారు. గురువారం నగరంలోని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో 150 మాన్ హెూల్స్ పునః నిర్మాణం చేసినట్లు అలాగే 45 కొత్తవి నిర్మాణం చేసినట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక కిలోమీటర్ పైప్ లైన్ వేసినట్లు అలాగే వాటర్ సప్లై కొరకు రెండు కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పనులు జరుగుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యే కి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరత గతిన పూర్తి చేయాలనీ పనులు నాణ్యతతో పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. వేసవి కాలంలో నగర వాసులు మంచినీటికి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగు చర్యలు తీసుకోవాలని మంచినీటి ట్యాంక్ లు నాలా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతం చేసి వేసవిలోగ పూర్తి చేసి ప్రజా ఉపయోగంలో తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ తిరుపతి, డిఈ నగేష్ రెడ్డి,మేఘ ఇంజినీర్ యువరాజ్, ఎఈ వీనావాణి, సుకుమార్, సాయి చంద్, శివ కృష్ణ తదితరులున్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం సర్వర్ బిజీ

**ఆన్లైన్ సర్వర్ ప్రాబ్లం..?**


**లబోదిబో మంటున్న లబ్ధిదారులు**

**గడువు కాలం 14 తారీకు**

**మండల కేంద్రాలలో ఇన్కమ్ క్యాస్ట్ తో అవస్థలు..?**

**గడువు పొడిగించాలని లబ్ధిదారుల వినతి**

రామారెడ్డి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ వికాస యువ పథకం కొరకు చాలామంది లబ్ధిదారులు తండోపతండాలుగా మీసేవ కేంద్రాల నుండి మొదలుకొని తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ మండు ఎండలో సైతం ఆశగా క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు తీసుకోవడానికి బార్లు తీరుతున్నారు. జిల్లావ్యాప్తంగా ఆన్లైన్ సర్వర్ బిజీ రావడంతో సమయం ఈనెల 14 కావడంతో లబ్ధిదారులు నిరాశ ప్రభుత్వం ప్రతిష్టాత్మకత ప్రవేశపెట్టిన పథకం కొరకు క్యాస్ట్ ఇన్కమ్ తీసుకున్న వాళ్లు సైతం ఆన్లైన్ కేంద్రాలలో గంటల తరబడి కి ఇస్తున్నారు. ఈ యొక్క గరువుపాలాన్ని పొడిగిస్తే బాగుంటుందని లబ్ధిదారులు భావిస్తున్నారు. ఇట్టి విషయాన్ని ప్రభుత్వం గ్రహించి సమయభావం పెంచాల్సిందిగా మేధావి వర్గం భావిస్తుంది.అదేవిధంగా మండల కేంద్రాలలో సర్వర్ బిజీ వలన కుల ఆదాయ ధ్రువపత్రాలు పనులు సైతం కావడం లేదు. ఇట్టి విషయాన్ని ప్రభుత్వం గ్రహించి లబ్ధిదారులకు ఉపశమనం కలిగించేలా సమయభావం పొడిగించాలని కోరుతున్నారు.



# మహిళా సంఘాలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదగాలి

మొదటి పేజీ తరువాయి...



కల్పించాలని , జాబ్ కార్డ్ కలిగిన ప్రతీ కూలికి పనులు కల్పించాలని తెలిపారు. ఎన్.కే. అశోక్ కు చెందిన ఒకటిన్నర గుంట భూమిలో ఫిష్ పాండ్ నిర్మించేవిధంగా చేపడుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పనికి 1200 పనిదినాలకు సుమారు మూడు లక్షల కూలీ చెల్లించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఇలాంటి వాటిని నిర్మించుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం నాగన్న బావి నీ కలెక్టర్ సందర్శించారు. గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఇప్పటివరకు పర్యాటకుల సందర్శన రుసుము క్రింద రూ.42000 లు, వీడియో రుసుము క్రింద రూ.10,900 లు వసూలు చేయడం జరిగిందని, సందర్శకులు ఎక్కువ మొత్తంలో రావడం జరుగుతున్న దృష్ట్యా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ నరేష్, పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా

### నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట రెడ్డి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి హెచ్చరించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ 5వ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీషీటర్ల ప్రవర్తన లో మార్పు కోసం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశాలు మేరకు గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏసీపీ రౌడీషీటర్ల నేర చరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..ఇప్పటి నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారి పేర్లు గాని, మొహాలు గాని ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్బలంతో, ప్రభలంతోనైనా, ఎవరైనా ఫోన్లు లలో చెప్పడం వలన గాని నేరాలలో పాలుపంచుకోకూడదని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కు హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టం లో ఉన్న ఆక్ట్ ల ప్రకారం శాశ్వతంగా జైలు జీవితం గడప వలసి వస్తుందని హెచ్చరించారు. కౌన్సెలింగ్ నిర్వహించడానికి ప్రధాన కారణం మీ నేర ప్రవృత్తిని విడిచి కుటుంబ సభ్యులతో కలిసి మంచి జీవన ఉపాధి ఏర్పరచుకొని సత్ప్రవర్తనడం మెలగాలని అన్నారు. చెడు బుద్ధితో కొంతమంది చెప్పిన మాటలు విని,నమ్మి చట్ట వ్యతిరేకమైన కార్యకాలపాలు పాల్పడితే.... జైలు పాలు అవడం తప్పదని, బిర్యానీ ప్యాకెట్లు, మందు, కొంత డబ్బు లభిస్తుందేమో కానీ అది శాశ్వతమైనది కాదన్నారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేకంగా ప్రతిరోజు పోలీస్ స్టేషన్ పిలిపించవచ్చు, రాత్రి, పగలు సమయంలో మీ ఇండ్లను సందర్శించి మిమ్మల్ని చెక్ చేయడం జరుగుతుందన్నారు. మీపై ఒక ప్రత్యేక టీం చేత నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది మిమ్మల్ని గమనిస్తూ ఉంటాం అన్నారు. కొంతమంది తమ ఫ్రెండ్స్ ను కొట్టారని, కొంతమంది మెప్పు కోసం, డబ్బుల కోసం జల్సాలకి, మత్తు పదార్థాలకు అలవాటు పడి గొడవలకు, నేరాలకు పాల్పడుతు, చట్టాన్ని చేతులకు తీసుకొంటున్నారు అది చట్టరీత్యా నేరం అన్నారు. స్నేహితులు, ఇతరుల కోసం చట్ట వ్యతిరేకమైన కార్యాకలపాలకు పాల్పడి కేసులు నమోదు అయి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఏదైనా సమస్య ఉన్న, అపాయం ఉన్న, ఎవరైనా దాడులకు పాల్పడిన, ఇబ్బంది కి గురి చేసిన పోలీస్ వారిని సంప్రదించాలని, డయాల్ 100 కి కాల్ చేయాలని సూచించారు. వెంటనే పోలీస్ స్పందిస్తారు అన్నారు. ఈ సందర్భంగా చాలా కాలం నుండి రౌడీషీటు ఓపెన్ అయి ఉండి గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాల్లో పాల్గొనకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్న వ్యక్తులను గుర్తించి వారి యొక్క రౌడీషీట్లను తీసేసే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, 5వ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో హనుమాన్ ర్యాలీ నిర్వహించాలి

### హనుమాన్ జయంతి ర్యాలీ ఆర్గనైజర్లతో సీపీ సమావేశం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని కంఠే శ్వర్ నుండి ప్రారంభమై ఆర్ ఆర్ చౌరస్తా వరకు జరగనున్న హనుమాన్ జయంతి ర్యాలీని ప్రశాంతంగా, అధ్యాత్మికతో జరుపుకోవాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య సూచించారు. గురువారం పోలీసు కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ హాల్ లో సీపీ హనుమాన్ ర్యాలీ నిర్వహకులతో, వివిధ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా పాటించవలసిన నియమ నిబంధనలు, చేయవలసినవి, చేయకూడనివి వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవం జరుపుకోవాలని ర్యాలీ ఆధ్యాత్మికంగా నిర్వహించుకోవాలని అదే సమయంలో ఇతరులకు, సామాన్యుల కు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, డ్రోన్ల ను నిషేధించటం జరిగిందన్నారు. సమావేశంలో విశ్వహిందూ పరిషత్,బజరంగదళ్,ఆర్య సమాజ్,ఏబీవీపీ,హిందు వాహిని తదితరులు పాల్గొని తమ సమస్యలు అభిప్రాయాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సాయి కిరణ్ పత్తిపాక,అదనపు పోలీస్ కమీషనర్ ( స్పెషల్ బ్రాంచ్ ) శ్రీనివాస్ రావ్,ఇంచార్జి అదనపు డీసీపీ(అడ్మిన్ ) మస్తాన్ అలీ, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, నిజామాబాద్ ఇన్స్పెక్టర్ లు,సబ్ ఇన్స్పెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**నాగిరెడ్డిపేట్ ఏప్రిల్10(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద ప్రాథమిక సహకార సంఘం పరిధిలో గోపాల్ పెట్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం మేరకు ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పెట్ గ్రామా అధ్యక్షులు శేఖర్,మండల మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం,ఎల్లారెడ్డి నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,సొసైటీ డైరెక్టర్ వంశీగౌడ్,సీసీ నారాయణ,నాయకులు పాషా,ఖలీమ్ ,మసూద్ , గ్రామ రైతులూ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి):** తనకు రావలసిన వ్యవసాయ భూమి ఇప్పించి న్యాయం చేయాలనీ కోరుతూ భు భాదితుడు శ్రీనివాస్ రావు తహసీల్దార్ కార్యాలయం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ నిరసన వ్యక్తంచేశారు.నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామానికి చెందిన శ్రీనివాసరావుకు తనకు వారసత్వంగా వచ్చే భూమి సోదరుడు ఇవ్వడం లేదని ఇట్టి విషయంలో గతంలో ప్రజావాణిలో పిర్యాదు చేసిన అధికారులు స్పదించకపోవడంతో అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేసినట్టు తెలిపారు.మాల్తుమ్మెద గ్రామా శివారులో వారసత్వము ద్వారా సంక్రమించిన ఒక ఎకరం 29 గుంటల భూమి తన సోదరుడు ఇవ్వడంలేదని ఆరోపిస్తూ తనకు న్యాయం చేయాలని కోరాడు. తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న శ్రీనివాస్ రావును పోలీసులు నిరసనను విరమింపజేశారు.ఈ విషయమై తహశీల్దార్ శ్రీనివాసరావు ను వివరణ కోరగా అట్టి భూమి అతని సోదరుడు బాపురావు పేరున పట్టా ఉందని గతంలోనే కామారెడ్డి ప్రజావాణి పిర్యాదు చేస్తే అట్టి రిపోర్ట్ ను వారికీ అందజేశామని తెలిపారు.ఇది కుటుంబ సమస్య కాబట్టి సివిల్ కోర్టులోనే తేల్చుకోవాలని చెప్పినట్టు తహశీల్దార్ తెలిపారు.



# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

రుద్రూర్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి): రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నేతలు గ్రామ గ్రామాల్లో పర్యటిస్తూ రాజ్యాంగం, అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలతో పాదయాత్ర చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణలో సుస్థిర పాలన సాధ్యమవుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ చంద్రశేఖర్, రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ అన్నారు. గురువారం రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్, అక్బర్ నగర్ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పాదయాత్ర నిర్వహించారు. అనంతరం అక్బర్ నగర్ గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు. పేద ప్రజలకు పంపిణీ చేసే సన్నం బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని గొప్పలు చెప్పుకునే బిజెపి నాయకులు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సన్నం బియ్యం పంపిణీ చేయడం లేదని ధ్వజమెత్తారు. బిజెపి కలిబొల్లి మాటలు విని మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణలో సుస్థిర పాలన సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ నడిపింటి నగేష్, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ నిస్సార్, మాజీ ఎంపీటీసీ షేక్ గౌస్, తోట సంగయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అత్కురి మహేష్, డాక్టర్ రఫీ ఖాద్రి, కుర్మాజీ సాయిలు, సుదర్శన్ గౌడ్, పట్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్లు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి

## జె.జె.సి.పి. బాబూరావు, రీసెర్చ స్కాలర్

**రామారెడ్డి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించే బిల్లులకు సంబంధించి గవర్నర్ల పాత్రపై సుప్రీంకోర్టు ఇటీవల కీలకమైన తీర్పుని వెలువరించడం శుభపరిణామం. అసెంబ్లీ ఆమోదించిన పదికి పైగా బిల్లులను గవర్నర్ ఆర్.ఎన్.రవి అడ్డుకుంటూ నిరవధికంగా జాప్యం చేస్తున్నారని తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా బిల్లులను గవర్నర్ నిరవధికంగా నిలిపివేయడం రాజ్యాంగ విరుద్ధం అని, గవర్నర్ చర్య చట్టవిరుద్ధం మరియు ఏకపక్షం అని జస్టిస్ జె.బి పార్దివాలా మరియు జస్టిస్ ఆర్.మహాదేవన్ లతో కూడిన ధర్మాసనం కీలకమైన తీర్పుని వెలువరించడం విశిష్టమైన ప్రాధాన్యతని సంతరించుకుంది. 'ఇది తమిళనాడుకే కాదు, అన్ని భారతీయ రాష్ట్రాలకు పెద్ద విజయం. రాష్ట్రాలకున్న లెజిస్లేటివ్ హక్కులను పునరుద్ధాటించే తీర్పు. కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన గవర్నర్లు విపక్ష పాలిత రాష్ట్రాల్లో ప్రగతిశీల లెజిస్లేజివ్ సంస్కరణలను అడ్డుపడే సంస్కృతిని ఈ తీర్పు నిలువరించింది' అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఈ తీర్పును చారిత్రాత్మకమైన తీర్పుగా అభివర్ణించడం గమనార్హం. ఏది ఏమైననూ 'ఈ తీర్పు గవర్నర్ల అప్రజాస్వామిక విధానాలకు అడ్డుకట్ట వేయనుంది' అని నిస్సందేహంగా చెప్పవచ్చు. స్వాతంత్ర్య భారతదేశంలో నాటి నుండి నేటి దాకా కొన్ని రాష్ట్రాల్లోని గవర్నర్లు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించకుండా తమ ఇష్టారాజ్యంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనాలు సాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఒక రకంగా సమాంతర ప్రభుత్వాలని నడిపిస్తున్నారు. ఆ విధంగా వ్యవహరించే ఆయా గవర్నర్ల రాజకీయ ఆధిపత్య ధోరణులు ప్రజాస్వామ్యంలో ఏమాత్రం సహేతుకం కావు. అంతిమంగా గవర్నర్ల అప్రజాస్వామిక విధానాలు ప్రజాస్వామ్య మనుగడకు తీవ్ర ప్రతిబంధకాలుగా నిలువనుండడం విచారకరం. ఇలాంటి సంకుచిత పరిస్థితుల్లో గవర్నర్ల విధి విధానాలపై అడపాదడపా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. గవర్నర్లు తమ అధికారాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు అనేక సందర్భాలలో వెలువెత్తుతూనే ఉన్నాయి. గవర్నర్ వ్యవస్థ రాజ్యాంగబద్ధమైనదే అయిననూ కూడా ఆయా గవర్నర్లు రాజ్యాంగానికి అతీతంగా ఆయా రాజకీయ పార్టీలకు అనుకులంగా వ్యవహరిస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని రాష్ట్రాలలోని కొందరు గవర్నర్లు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ గవర్నర్ పదవికి తీవ్ర కళంకం తీసుకురావడం విచారకరం.

### గవర్నర్ల అప్రజాస్వామిక...!

కళంక ఘటనలను పరిశీలిస్తే గతంలో తమిళనాడు రాష్ట్రంలో పది బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టిన క్రమంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి మరియు ముఖ్యమంత్రి ఎం. కె. స్టాలిన్ మధ్య ఘర్షణలు మరింతగా చోటుచేసుకున్న పరిణామాలు సంభవించాయి. గతంలో ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్, పశ్చిమ బెంగాల్ గవర్నర్, కేరళ గవర్నర్, పంజాబ్ గవర్నర్ మరియు తెలంగాణ గవర్నర్ మొదలైన వారు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో వైరాలు కొనితెచ్చుకున్న ఘటనలు కళ్ళముందు కదలాడుతూనే ఉన్నాయి. ఇలా ఇంకా దేశంలోని అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి విధేయులుగా వ్యవహరిస్తుండటం వల్ల తరచూ వివాదాలు చెలరేగుతున్నాయి. ముఖ్యంగా గతంలో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై అనుసరిస్తున్న నిరంకుశ అప్రజాస్వామిక విధానాలని నిరశిస్తూ భారత కమ్యూనిస్ట్ పార్టీ (సి.పి.ఐ) చలో రాజభవన్ కార్యక్రమానికికి పిలుపు ఇచ్చి ఏకంగా 'గవర్నర్ వ్యవస్థని రద్దు చేయాలి' అని నినదిస్తూ పోరుబాట పట్టిన ఘటన ఇంకా తెలంగాణ ప్రజల కళ్ళ ముందు కదలాడుతూనే ఉంది.

### 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ కు....!

విచక్షణాధికారం లేదు. మంత్రిమండలి సలహాలు, సూచనల మేరకే నడుచుకోవాలి. ఏదైనా బిల్లు తన వద్దకు వచ్చినప్పుడు గవర్నర్ బిల్లులకు ఆమోదం తెలపడం లేదా బిల్లులను ఆమోదించకపోవడం లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపించడం అనే మూడు ఆప్షన్లలో ఏదో ఒకదానిని తప్పనిసరిగా ఎంచుకోవాల్సి ఉంటుంది. అసెంబ్లీ ఒరిజినల్ వెర్షన్ తో పోలిస్తే బిల్లులో మార్పులు లేకపోతే రెండో సారి తన వద్దకు వచ్చిన బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. గవర్నర్ ఆమోదం తెలపకుండా బిల్లులను రాష్ట్రపతికి రిజర్వ్ చేయకూడదు. రాజ్యాంగానికి, రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలకు లేదా జాతీయ ప్రాముఖ్యత కలిగిన విషయానికి విరుద్ధంగా ఉంది అని తాను భావించే బిల్లులను మాత్రమే గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయవచ్చు' అని ధర్మాసనం తీర్పులో ప్రముఖంగా పేర్కొనడాన్ని గమనించవచ్చు.

### ఈ తీర్పు ద్వారా బిల్లుల ఆమోదానికి..!

ధర్మాసనం నిర్ణీత కాలవ్యవధులని సూచించడం గొప్ప మైలురాయిగా నిలుస్తుంది. 'గవర్నర్లు బిల్లుకు ఆమోదం తెలపకుండా ఒక నెల గడువును కేటాయించి మంత్రి మండలి సహాయం మరియు సలహాతో రాష్ట్రపతి సమీక్షకు రిజర్వ్ చేయాలి. మంత్రి మండలి సహాయం మరియు సలహా లేకుండా బిల్లును రిజర్వ్ చేసినప్పుడు ఈ గడువు మూడు నెలలు. రాష్ట్ర అసెంబ్లీ పునఃపరిశీలన తర్వాత బిల్లును గవర్నర్‌కు సమర్పించినట్లయితే ఒక నెలలోపు దానిని ఆమోదించాలి. 10 బిల్లులను రాష్ట్రపతికి రిజర్వ్ చేయాలన్న తమిళనాడు గవర్నర్ అర్.ఎన్. రవి చర్య చట్టవిరుద్ధం మరియు ఏకపక్షం. ఈ బిల్లులను ఆ గవర్నర్‌కు తిరిగి సమర్పించిన తేదీ నుండి ఆమోదం పొందినట్లు పరిగణించబడుతాయి' అని ధర్మాసనం తీర్పుని వెలువరించడాన్ని తమిళనాడు ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయంగా పేర్కొనవచ్చు.

### గవర్నర్లు కావాలని సమస్యలు...!

సృష్టించకుండా ప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఏవిధమైన సమస్యలు ఉత్పన్నం కానేకావు. పైగా ప్రభుత్వాలు కోర్టులకు రావలసిన అవసరం ఎంతమాత్రం ఉండదు. గవర్నర్లు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరించాలే తప్ప కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి ఏవిధంగాను విధేయులుగా వ్యవహరించకూడదు. అందువలన ఇకనైననూ ఆయా గవర్నర్లు తమ తమ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామిక దృక్పథంతో రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాల్సిన తక్షణ కర్తవ్యం ఎంతైనా ఉంది.



# చలో తాళ్ల రాంపూర్

## బీసీ గర్జన తాత్కాలిక వాయిదా



బీసీ నాయకులకు, కార్యకర్తలకు తెలియజేయునది ఏమనగా!

రేపు చలో తాళ్ల రాంపూర్ లో 10.04.2025 నాడు ఉండగా బీసీ గర్జన ను మహాత్మ జ్యోతిబాపూలే జయంతి 11.04.2025 సందర్భంగా తాత్కాలిక వాయిదా వేయడం జరిగింది. మళ్లీ తిరిగి బీసీ గర్జన గురించి త్వరలోనే అప్డేట్ ఇస్తాము.. జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా త్వరలోనే బీసీ గర్జన ను ఆర్మూర్ నందు చేయడం జరుగనున్నది.

**అంశాలు**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు లో బీసీల కోసం 52 శాతం కల్పించాలని డిమాండ్ .

స్థానిక సంస్థలలో నే కాకుండా అసెంబ్లీలో మరియు పార్లమెంటులో బీసీలకు చట్టబద్ధత చేయాలని

రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల పైన డిమాండ్.

బీసీలకు విద్యా ఉద్యోగాలలో మరియు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్.

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి నెలసరి గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్.

తెలంగాణ కోసం అమరులైన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్.

EWSలో బీసీలను చేర్పించాలి.

బీసీ కార్పొరేషన్ లో బీసీలకు బడ్జెట్ పెంచాలని డిమాండ్.

ఎటువంటి ఆధారం లేని వారికి గుర్తించి కచ్చితంగా వారికి బీసీ కార్పొరేషన్ లోన్ వచ్చే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండ్.

సామాజికంగా ఆర్థికంగా వెనుకబడినటువంటి బీసీ కులాలను గుర్తించి వారి కులవృత్తులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్.

త్వరలోనే నిజాంబాద్ జిల్లా కేంద్రంలో ఆర్మూర్ పట్టణంలో బీసీ గర్జన ఏర్పాటు చేసి తగిన అంశాల గురించి చర్చించడం జరుగుతున్నందున దీనికి భారీ ఎత్తున అందరూ తరలిరావాలని కోరుకుంటున్నాము.

త్వరలోనే తేదీని ప్రకటిస్తాం

గమనించగలరు.

ఇట్లు..

అబ్బ గోని అశోక్ గౌడ్

తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు.



## జిల్లా వైద్యాధికారిని కలిసిన హజ్ కమిటీ సభ్యులు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ ని హజ్ యాత్ర కమిటీ సభ్యులు శనివారం డీఎంహెచ్ వో కార్యాలయంలో కలిసారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం భక్తులకి ఆరోగ్యపరమైన చర్యల గురించి అభ్యర్థించారు. ఈ సందర్భంగా డీఎంహెచ వో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జిల్లా నుండి హజ్ యాత్రకు వెళ్లే వారందరికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యాత్రికులు అందరికీ ముందస్తు వ్యాధినిరోదక టీకాలు, ఓరల్ పోలియో ఇవ్వడం జరుగుతుందని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోదక టీకాల అధికారి డాక్టర్ అశోక్ ,హజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కిక్కు వదిలిస్తున్నారు

**రుద్రూర్ ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** మందేసి రోడ్డుమీదికి వస్తున్న కొందరు ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు. ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై రుద్రూర్ పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. రహదారి భద్రత రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రుద్రూర్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. మద్యం సేవించిన వాహనదారులు పట్టుబడితే వారిచేత ఊచలు లెక్కబెట్టిస్తూ జరిమానాలు విధిస్తున్నారు. రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన ఇద్దరిని గురువారం బోధన్ కోర్టులో హాజరు పరచగా, రుద్రూర్ గ్రామానికి చెందిన అక్కని వార్ లక్ష్మణ్, తండ్రి పేరు మారుతి 500 రూపాయల జరిమానా, రెండు రోజులు జైలు శిక్ష, అలాగే రాయకూర్ గ్రామానికి చెందిన పేదాసు నగేష్, తండ్రి పేరు అబ్బయ్యకి కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 1000 రూపాయల జరిమానా, ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు బోధన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి తీర్పు వెల్లడించారు.

## ముగిసిన మాజీ ఎమ్మెల్యే షకీల్ తల్లి అంత్యక్రియలు

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ షకీల్ తల్లి అంత్యక్రియలు గురువారం ముగిశాయి. షకీల్ తల్లి అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మృతదేహాన్ని పట్టణానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్ బాజిరెడ్డి గోవర్ధన్ జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని షకీల్‌ను పరామర్శించారు.

# పోక్సో కేసులో నేరస్తునికి 5 సంవత్సరాల కఠిన కారాగార జైలుశిక్ష

### రెండు వేల జరిమానా విధింపు:

### జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ గారు వెల్లడి



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 10.** బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో) లో నేరస్తుడు అయిన షేక్ షాదుల్ తండ్రి కాశీం, 21 సం,, గల వ్యక్తికి 05 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.రెండు వేలు జరిమానా విధిస్తూ కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ గురువారం తీర్పు ఇచ్చారని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు.నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన 06 ఏళ్ల మైనర్ బాలిక 2021 జనవరి 16 న ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై నిజాంసాగర్ మండలం, బూర్గుల్ గ్రామానికి చెందిన షేక్ షాదుల్ బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై ఇంటికి చేరుకుందని, రోజువారి మాదిరిగానే వ్యవసాయం పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పడంతో 2021 జనవరి 17న స్థానిక నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగినదన్నారు. పరిశోధనలో భాగంగా ఇంటి వారిని, గ్రామస్తులను, విచారించి షేక్ షాదుల్ ను నేరస్తునిగా గుర్తించి పోక్సో చట్టం కింద అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి విషయములో సాక్షులను విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తుడిపై కోర్టు యందు పోక్సో కేసులో అభియోగ పత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు అయిందని 05 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.రెండు వేలు జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన అప్పటి నిజాంసాగర్ ఎస్సై హైమద్, పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు, కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్సై శివ కుమార్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి. మురళి,కోర్ట్ కానిస్టేబుల్ కిషన్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగిందన్నారు.



## సిసి రోడ్లు ప్రారంభం

**మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 10.** గురువారం చుక్కాపూర్ గ్రామంలో 10వ వార్డులో సిసి రోడ్ పనులు ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో 10 లక్షల రూపాయలు చుక్కాపూర్ గ్రామానికి సిసి రోడ్ల కోసం మంజూరు చేయడం జరిగింది. ఇట్టి పనులను గురువారం పదో వార్డులో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మినుకూరి బ్రహ్మానందరెడ్డి మరియు గ్రామ అధ్యక్షుడు మిద్దె నవీన్ గౌడ్, గ్రామ మహిళా అధ్యక్షురాలు ఉప్పల్వాయి సులోచన , ఇందూరి నరేష్ గౌడ్, కామటి రమేష్ పొండెండ్ల బాబు, కటికే నాగోజి, కామటి బాలయ్య,మల్లారెడ్డి మరియు కాలనీవాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్ష



**నిజాంసాగర్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** ఆరేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విదించింది. మహమ్మద్ నగర్ మండలం బుర్గుల్ కు చెందిన షేక్ సాదుల్ అనే వ్యక్తి గ్రామంలోని ప్రకృతి వనం వద్ద ఆడుకుంటున్న బాలికను చెరుకు గడ్డ ఇస్తానని ఆశ చూపి ఇంట్లోకి తీసుకెల్లి లైంగిక దాడికి పాల్పడ్డారన్నారు. దీంతో బాలిక చెల్లెలు, స్నేహితురాలు అరవడంతో అక్కడి నుంచి పారిపోయాడని, ఈ విషయం సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు బాలిక చెప్పడంతో వారు నిజాంసాగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి సాక్ష్యాదారులతో ఇది నిజమని తేలడంతో గురువారం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్ జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ నింధితునికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. రెండు వేల జరిమానా విధించారు. బాధితురాలికి రెండు లక్షల నష్ట పరిహారం అందచేశారు. దీంతో కేసును పరిష్కరించిన కోర్టు కానిస్టేబుల్ కిషన్, ఎస్సై శివ కుమార్, సీఐ రాజేష్లను జిల్లా ఎస్పీ అభినందించారు.



## పేకాట స్థావరంపై దాడి

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 10** కామారెడ్డి సెగ్మెంట్ పాల్వంచ మండలం ఇసాయిపేట గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురు పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు మాచారెడ్డి ఎస్ఐ అనిల్ తెలిపారు. గురువారం ఎస్ఐ మాట్లాడుతూ వారి వద్ద నుంచి రూ. 16, 510ల నగదు, మూడు సెల్ ఫోన్లు, మూడు బైకులను సీజ్ చేసినట్లు వెల్లడించారు. పేకాట ఆడితే 100కు డయల్ చేసి తెలుపాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేరు గోప్యంగా ఉంచుతామన్నారు.




## డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తులకు జైలు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** పోలీసు కమిషనరేట్ పరిధిలో డ్రంకన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన పలువురికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ పి.ప్రసాద్ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 9 మందిని గురువారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చారు. ఇందులో ఆరుగురికి రూ. 11.000 జరిమానా,మరో ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఆయన చెప్పారు.

## మెడికల్ కళాశాలలో జరిగిన అక్రమ ఔట్సోర్సింగ్

# ఉద్యోగ నియామకాలను రద్దు చేయాలి

**అభ్యర్థులందరి ఒరిజినల్ సర్టిఫికెట్లను బహిరంగ విచారణ చేయాలి.**

**అక్రమ నియమకలపై కమిషన్ ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలి.**

**కామారెడ్డి విద్యార్థి సంఘాలు**



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 10. కామారెడ్డి మెడికల్ కళాశాలలో జరిగిన అక్రమ నియామకాలను వెంటనే రద్దు చేయాలని జిల్లా కేంద్రంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘల నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా మెడికల్ కళాశాలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు నియామకాలు అక్రమంగా జరిగాయని, మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వలేదని రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదని అన్నారు. ఇదే విషయమై విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల నుంచి నిరసనలు చేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ కు అలాగే ఉన్నతాధికారులకు విన్నవించిన చర్యలు తీసుకోకుండా అక్రమ నియమకలపై అధికారులు మౌనం ఉండటం దానికి నిదర్శనమే అని ఉద్యోగాలు అక్రమ నియామకాలు జరిగాయని తెలుస్తుందన్నారు. నిరుద్యోగుల నుంచి లక్షలది రూపాయలు వసూలు చేసి ఉద్యోగాలు ఇచ్చారని బలమైన కారణాలు ఉన్నప్పటికీ అభ్యర్థులు విన్నవించినప్పటికీ కలెక్టర్ స్పందించకపోవడం సరైంది కాదన్నారు. ఎంప్లాయ్మెంట్ కార్యాలయంలో ఉన్న సిబ్బందిపై అలాగే కామారెడ్డి మ్యాన్ పవర్ ఏజెన్సీ నిర్వాహకులపై ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల యూపీఐ, ట్రాన్సాక్షన్, గూగుల్ పే ,ఫోన్ పే చెక్ చేయాలన్నారు. ఉద్యోగాలు పొందిన వారి సర్టిఫికెట్లను కమిషన్ ఏర్పాటు చేసి బహిరంగంగా వెరిఫై చేయాలన్నారు. అప్లై చేసుకున్న నిరుద్యోగుల సర్టిఫికెట్లను కూడా వెరిఫై చేయాలన్నారు. వెంటనే అక్రమ నియమకాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బివియం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ కుమార్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సురేష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, జి వి ఎస్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్, నిరుద్యోగులు రవి , గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## సెక్టోరియల్ అధికారి నియామకం నిబంధనల ప్రకారం చేయాలి

కామారెడ్డి ప్రజా జ్యోతి రూరల్ ఏప్రిల్ 10. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా సెక్టోరియల్ అధికారి నియామకం నిబంధనల ప్రకారమే చేపట్టాలని కోరారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆ రోజు జరిగే వార్షిక పరీక్షను తదుపరి రోజున జరుపుకునే అవకాశం ఇవ్వాలని జిల్లా విద్యా శాఖాధికారి రాజు కి తపస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవ రెడ్డి, మరియు కామారెడ్డి జిల్లా శాఖ బాధ్యులు గురువారం కోరారు.

## కల్తీ కల్లు నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఎన్ హెచ్ ఆర్ సి. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు వడ్ల సాయికృష్ణ విజ్ఞప్తి**



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 10. జిల్లాలో కల్తీకల్లు దుకాణాల నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) కామారెడ్డి జిల్లా అధ్యక్షులు వడ్ల సాయికృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి జిల్లాలోని నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో కల్తీ కల్లు బాధితుల సంఖ్య సుమారు 64 కు చేరిందని ఇందులో కొంతమంది ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. నిషేధిత మత్తు పదార్థాలు కల్లులో కలపడంతోనే బాధితులు అస్వస్థకు గురైనట్లు తెలుస్తున్నదని ఆయన అన్నారు. ఈ విషయంలో యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ విభాగం అధికారులు, వైద్య శాఖ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అట్టి కల్తీ కల్లు దుకాణాలను సీజ్ చేయాలని, నిందితులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. దీనిపై మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సమగ్ర రిపోర్టు పంపనున్నట్లు ఆయన తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో ఇద్దరు బాలురు కుంటలో పడి మృతి




కామారెడ్డి ప్రజాజ్యోతి రూరల్ ఏప్రిల్ 10. కామారెడ్డి మండలం రాఘవాపూర్ శివారులో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా కు చెందిన తేజావత్ సాయికుమార్ (16), భూక్యా సురేష్ (15) ఇద్దరు బాలురు ముత్యంపేట గ్రామం లోని కల్లుదుకాణంలో పనిచేస్తున్నారు. అయితే మూడు రోజులుగా వీరు ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. గురువారం వీరిద్దరి మృతదేహాలు రాఘవాపూర్ గ్రామ శివారులో కుంట లో తేలాయి. వీరి మృతిపై అనుమానం ఉన్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న దేవునిపల్లి ఎస్సై రాజు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీయించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాలుర మృతికి గల కారణాలు తెలియరాలేదు. స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందారా లేక ఎవరైనా కావాలని గుంతలోకి నుకి వేశారా అనే కోణంలో కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు జరుగుతున్నట్లు దేవునిపల్లి పోలీసులు తెలిపారు.



## చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి

# ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ**

**వేసవికాలంలో భక్తులకు దాహార్తి తీర్చడానికి బోర్ మోటర్ కార్యాలయం ప్రారంభం**

మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 10. మాచారెడ్డి మండలం చుక్కాపూర్ లక్ష్మీ నరసింహ దేవాలయ కమిటీ నూతన అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులతో షబ్బీర్ అలీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా శనిగరం కమలాకర్ రెడ్డి, కమిటీ సభ్యులుగా బండారి యాదగిరి రెడ్డి,గట్టగోని రామ గౌడ్, కొత్త కాపు రాజారెడ్డి, పాత లక్ష్మీరాజ్యం, ఎర్రబోయిన దేవయ్య, కందాడి బాల్ రెడ్డి, కర్రోల్లశంకర్ గౌడ్, ఐలేని వెంకట రాజేశ్వర్ రావు, నల్ల అంజయ్య, చింత రాకేష్ కుమార్, చింతల నర్సింలు తదితరులతో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాలు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం చాలా మహిమలు గలదని అన్నారు. ఒక ముస్లిం అయినా నాతో ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన స్వామివారికి జన్మజన్మల గా రుణపడి ఉంటాను అన్నారు. ఎండలు మండి పోతున్న సమయంలో భక్తులందరికీ వరుణుడు వర్షంతో స్వాగతం పలికాడన్నారు.ఆలయానికి రోడ్డు, కరెంటు ఏర్పాటు చేసే భాగ్యం నాకు కల్పించారు స్వామివారు అన్నారు. కమలాకర్ రెడ్డి చైర్మన్ గా గుడి అభివృద్ధి చాలా చేశారనీ అందుకే ఆయనను తిరిగి చైర్మన్ గా నియమించడం జరిగిందన్నారు. చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రతి ఆదివారం జనాలతో కిక్కిరిసిపోతుందన్నారు. భక్తులు కోరికలు కోరుకున్న వారికి కొంగు బంగారం అవుతుందనీ,ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, నౌ సి లాల్ నాయక్, .అనంతరెడ్డి, రమేష్ గౌడ్, సుతారి రమేష్, నా రెడ్డి మోహన్ రెడ్డి, పండ్ల రాజు, ఐరేని సందీప్, గుడుగుల శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, చందు, పుట్నాల శ్రీనివాస్, పంపరి లక్ష్మణ్, నిమ్మ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్జీవో టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 10 కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ చేతుల మీదుగా టీఎన్జీవో 2025 సంవత్సర నూతన టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. సిబ్బంది అందరూ కలిసికట్టుగా కళాశాల ఉన్నతికి కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ఏ. ఉమారాణి, జీ. వసంత, ఎస్. నవీన్ కుమార్, ఎం. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో చిన్నారుల ప్రాణాలను కాపాడాలి

**మెగా రక్తదాన శిబిరం అభినందనీయం.**

**సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి**



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 10. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలని కోసం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14 సోమవారం రోజున తాడ్వాయి మండల కేంద్రంలో కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషనల్ (ఐవిఎఫ్),అంబేద్కర్ యువజన సంఘాలు,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి గారు వారి కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 20 వేల మంది తలసేమియా చిన్నారులు ఉండడం చాలా బాధాకరం అని,వారి ప్రాణాలను కాపాడడానికి యువత పెద్ద సంఖ్యలో రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.ఈ శిబిరానికి సహకరిస్తున్నా ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, సూపరింటెండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి, డాక్టర్ దేవ లు పాల్గొనడం జరిగింది.



# బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం

## ముస్లిం సోదరులు భారీ ఎత్తున కదిలి రావాలి

## జిల్లా మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ కాలేక్

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 10.** ఈనెల 13వ తేదీ ఆదివారం రోజున హైదరాబాద్ ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మధ్యాహ్నము మూడు గంటలకు నిరసన ధర్నా కార్యక్రమము ఉంటుందని ఈ కార్యక్రమంలో మైనారిటీ సోదరులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేయగలరని మనవి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్నవక్ఫ్ చట్టాన్ని ఉద్దేశపూర్వకంగా వికృతం చేసి ఈ అసమగ్రా చట్టాన్ని తీసుకొని వచ్చినందుకు జిల్లా మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ ఖలీక్ ఖండించారు వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యులు అయి ఉండాలన్న నిబంధనను తొలగించారు ముస్లిం మిత్రులను కూడా బోర్డులో నియమించుతారని విమర్శించారు వక్ఫ్ సవరణ ముస్లిం మతాస్తులపై దాడి అని దీని కామారెడ్డి జిల్లా మైనారిటీ డిపార్ట్మెంట్ ద్వారా ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాలేఖ మైనార్టీ నాయకులు వహాబ్ బ్ టౌన్ అధ్యక్షులు అఫ్రోజ్ ఎక్స్ ఉపసర్పంచ్ కమ్రు బాయ్ వార్డు సభ్యులు రైస్ మన్నాన్ భాయ్ ముఖిద్ భాయ్ ఇలియాస్ గౌస్ పాషా సలీం ఖాసీం అహ్మద్ అతిక్ మైనార్టీ డిపార్ట్మెంట్ నాయకులు పాల్గొన్నారు.



# అంగన్వాడి సెంటర్‌లో పోషణ మాసం

**రామారెడ్డి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఆయా కేంద్రాలలో సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ పౌష్టికాహారం పిల్లలకు బలాన్ని చేకూరుస్తుందని, ప్రతిరోజు పిల్లలకు పాలు గుడ్లు తినిపించడం వల్ల పౌష్టికాహార లోపం లేకుండా ఎదుగుదల బాగుంటుందని, పిల్లలలో పరిపక్వత బాగుండాలని, శుభ్రత పై అవగాహన కల్పిస్తూ, పిల్లల యొక్క గ్రోత్ మానిటరింగ్ చెక్ చేశారు. (హైట్ వెయిట్) గర్భిణీ స్త్రీలు పాలు గుడ్లను సరైన సమయంలో తీసుకుంటూ, వైద్య సూచనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో టీచర్ లు శోభా, సుజాత, సుధారాణి, సూపర్వైజర్ జ్యోతి, ఆయా సెంటర్ల హెల్పర్లు, భద్రవ్వ, చిన్నపిల్లలు, చిన్నపిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానంతో చిన్నారుల ప్రాణాలను కాపాడాలి: జడ్జి నాగరాణి గారు.

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 10.** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14న తాడ్వాయి మండల కేంద్రంలో కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషనల్, అంబేద్కర్ యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన కరపత్రాలను సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి గురువారం వారి కార్యాలయంలో విడుదల చేసారు.

# గిరిజన నాయకుల ముందస్తు అరెస్ట్

**ఎల్లారెడ్డి ఏప్రిల్ - 10( ప్రజా జ్యోతి):** గత ప్రభుత్వం గిరిజనుల కోసం 2020-21లో రిలీజ్ అయిన 219 కోట్లు, ట్రైక రుణాలను రద్దు చేయకుండా వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం చేపట్టిన గిరిజన భవన్ ముట్టడి కార్యక్రమానికి ముందే ఎక్కడికక్కడ గిరిజన నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఎల్లారెడ్డి మండల బంజారా యూత్ అధ్యక్షుడు గణేష్ నాయక్ అన్నారు. గిరిజన భవనం ముట్టడి కార్యక్రమనికి వెళ్లేందుకు సిద్ధమైన గిరిజన నాయకులు బంజారా యూత్ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు గణేష్ నాయక్ ను ఎల్లారెడ్డి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లలో ఉంచారు. ఈ సందర్భంగా గణేష్ నాయక్ మాట్లాడుతూ 219 కోట్లు ట్రైకా రుణాలను వెంటనే విడుదల చేయాలన్నారు. 2020 - 21 సంవత్సరాల్లో దాదాపు జిల్లాలో 3 వేలకు పైన యువతి, యువకులను సెలక్షన్ చేయడం జరిగిందన్నారు. వారికి ప్రభుత్వం చెక్కులు కూడా పాస్ చేసిందనీ, గత ప్రభుత్వం బడ్జెట్ ఇవ్వకపోవడం వల్ల వాయిదా పడుకుంటూ వచ్చిందన్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఆ చెక్కులను రద్దు చేస్తూ కొత్త ఉత్తరువు ఇచ్చిందన్నారు. కొత్త వాళ్ళని సెలెక్ట్ చేయడం కోసం ప్రయత్నం జరుగుతుందనీ దానిని అడ్డుకునేందుకు గురువారం గిరిజన సంఘము ఆధ్వర్యంలో గిరిజన భవన్ ముట్టడి ఉందని, అందుకనే గురువారం ఉదయం నుండి గిరిజన నాయకులను ఎక్కడపడితే అక్కడ ఈ ప్రభుత్వం పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందని దానిని మేధావులు, వివిధ సంఘాల నాయకులు అందరు ఖండించాలని, కోరుతున్నామని ఎల్లారెడ్డి మండల బంజారా యూత్ అధ్యక్షుడు గణేష్ నాయక్ అన్నారు.






# అంగరంగ వైభవంగా రాజరాజేశ్వర స్వామి కళ్యాణం



**రామారెడ్డి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి రాజరాజేశ్వర ఉభయ ఆలయాలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా బ్రహ్మోత్సవాల తో భాగంగా రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాచీన పవిత్రమైన ఉభయ ఆలయాలు సీతారామచంద్ర రాజరాజేశ్వర ఆలయాలు అతి పవిత్రమైనవిగా పేరుందిన ఆలయాలుగా ఉన్నాయి. స్వామివారికి గురువారం రాజరాజేశ్వర పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల విందుగా జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో స్వామివారికి పుస్తె మట్టెలు, ఎదుర్కోలుతో కళ్యాణ మండపానికి తీసుకు వెళ్లడం జరిగింది. తదుపరి స్వామి వారి కళ్యాణ వేదికను ఏర్పాటు చేసి స్వామివారి కల్యాణాన్ని జరిపించారు.

### ఆలయానికి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు సేవలు ఘననీయం..!

రామారెడ్డి మండల కేంద్రంలో గల పవిత్రమైన పుణ్యక్షేత్రం ఉభయ ఆలయాలు సీతారామచంద్రస్వామి రాజరాజేశ్వర స్వామిని వారిని దర్శించుకోవడం చాలా సంతోషమని తెలిపారు. అదేవిధంగా ఇదే ఆలయ ప్రాంగణంలో పుట్టి పెరిగిన నుండి ఈ యొక్క ఆలయ విశిష్టత చాలా పవిత్రమైనదని, అదేవిధంగా ఆలయంలో అభివృద్ధి పనుల కొరకు ఆలయ కమిటీ వాళ్లు అడగగానే నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఇదే గ్రామంలో ఇదే ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాలను తిలకించిన ఆనాటి అనుభవాలను ప్రజలతో పంచుకున్నారు. అదేవిధంగా ఈ యొక్క ఆలయానికి మ-ంనుముందు అభివృద్ధి కొరకు నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం భక్తులకు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది. ఉత్సవ కమిటీ సభ్యులు, కళ్యాణం లో పాల్గొనే దంపతులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రామారెడ్డి తహసిల్దార్‌కు సన్మానం

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మా గౌడ్

**రామారెడ్డి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల తాసిల్దార్ ను గురువారం మర్యాద పూర్వకముగా కలిసి శాలువా తో సన్మానము చేయడము జరిగినది. ఇట్టి కార్యక్రమము లో రామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, కోఆర్డినేటర్ శిల సాగర్, మైనారిటీ మండల ప్రెసిడెంట్ ఇర్ఫాన్,రామారెడ్డి గ్రామ అధ్యక్షులు బీపేట రంజిత్, కిషన్ గౌడ్, సీనియర్ నాయకులు ల్యాగాల ప్రసాద్, ధర్మారపు శ్రీశైలం,ఉస్కె సాయిలు మేదరి గోపి, బచ్చు సుధాకర్,పోగుల ప్రమీల, గిద్ద గ్రామ అధ్యక్షులు నూరుల్లా, ఎస్సీ సెల్ గిద్ద గ్రామ అధ్యక్షులు డి. నారాయణ సుద్దాల బాలరాజు, మోషంపూర్ గ్రామ అధ్యక్షులు సిద్దగౌడ్,రాజేశ్వర్, దేవారెడ్డి, జగన్, లెంకల నారాయణ, రాంసింగ్, నామాల శంకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పరిరక్షణ పాదయాత్ర

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 10.** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పరిరక్షణ యాత్ర రాజ్యాంగాన్ని పరిరక్షించి సత్యం అహింస మార్గంలో దేశంలో సమాజాన్ని నిర్మించాలి ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడి సత్యం అహింసా భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ మరియు అంబేద్కర్ ఆలోచన విధానాలను ఆదరించి సమాజ నిర్మాణం కోసం పాటుపడాలి ప్రతిజ్ఞ చేయాలి దేశంలో అప్రజా స్వామీక నియంతృత్వ పాలలను కొనసాగిస్తూ బిజెపి నిండు సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బాబాసాహెబ్ అంబేద్కర్ నీ అవహేళన చేసిన విషయం మనమందరము చూశాము ఈ దేశపు రాజ్యాంగాన్ని మార్చనికి బిజెపి ప్రయత్నం చేస్తున్నందునరు.



# మహా అన్నదాన కార్యక్రమం

**రామారెడ్డి ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఉభయ ఆలయాలు సీతారామ రాజరాజేశ్వర ప్రాచీన పవిత్రమైన పుణ్యక్షేత్రాలు, యొక్క ఆలయాలలో బ్రహ్మోత్సవాలు ఉగాది నుండి ప్రారంభం జరిగాయి. ఒక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శివాలయంలో శివపార్వతుల కళ్యాణం గురువారం అంగరంగ ఆలయ కమిటీ వారు వైభవంగా నిర్వహించారు. దంపతులు స్వామివారి సేవకు పాత్రులయ్యారు. ఈ యొక్క కార్యక్రమం తదుపరి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని కులమతాలకు అతీతంగా ఏ.ఎం.సి డైరెక్టర్ రావుఫ్, అమ్ముల పశుపతి, ముకుందం, శేఖర్, ఆలయ కమిటీ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్, ఉత్సవ్ కమిటీ చైర్మన్ గాండ్ల నర్సింలు, అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.